ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Office: Three Lines—22126

Regd. No. H/SD-6.

ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

113159

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-80	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు	సెం. మీ. 18	4.40
కంట్రాక్టు	250 సెం. మీ.	12 నెలలకు	3.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		సెం. మీ.	4.40
ప్యానల్స్,	క్యాబినెట్		33.00
కంట్రాక్టు	120 ప్యానల్స్	12 నెలలు	27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

నంపుటి : 14 సంచిక 223 • సికిందరాబాద్ 21—5—1974 మంగళవారం • 4 పేజీలు : 14 పైసలు

రైల్వేసిబ్బందిసమ్మె పై పరిష్కారసాధనకు మరోసారి నాయకులయత్నాలు

ప్రధాని ఇందిరాగాంధీకి లేఖ వ్రాస్తున్నట్టు డాంగే ప్రకటన

ఫెర్నాండెజ్ రిట్ పై ప్రాథమిక విచారణ నాల్గవసారి వాయిదా

న్యూఢిల్లీ, మే 20 (పి. టి. ఐ)

రైల్వే ఉద్యోగుల పోరాట సమన్వయ సమితి కన్వీనర్ జార్జి ఫెర్నాండెజ్‌ను అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడాన్ని సవాలు చేసూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పైన ప్రాథమిక విచారణ నేడు నాలుగవసారి వాయిదా పడినది.

దరఖాస్తుదారు న్యాయవాది శ్రీమతి నీలాకపూర్ ఫెర్నాండెజ్ కోరికపై కోర్టు జూన్ 5వ తేదీకి కేసు విచారణను వాయిదా వేసినది. తన అరెస్టుకు కారణాలను చెప్పుతూ ప్రభుత్వం ఇచ్చిన వివరాలకి నిండితుడు తన న్యాయవాదికి సంపూర్ణ సహకారం అందుకోలేకపోయాడు అని పిటిషనర్ పేర్కొన్నారు. ఫెర్నాండెజ్ బాంబే సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నందున న్యాయవాదితో సంప్రదింపులు పూర్తి చేయలేక పోయారు. మిస్టర్ జె. ఎల్. లో మే 17వ తేదీ నుండి ఫెర్నాండెజ్ నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

సిబ్బంది నాయకుడు సమిత్భాయం అరెస్టు

మద్రాస్, మే 20 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సమితి దక్షిణ మండలం కన్వీనర్ ఎం. సమిత్భాయ్‌ను ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడం జరిగింది.

తమిళనాడులో ఇంత వరకు రైల్వే సమ్మె సందర్భంగా 1908 మందిని అరెస్టు చేశారు.

న్యూఢిల్లీ, మే 20 (పి. టి. ఐ)

రైల్వే సిబ్బంది సమ్మె ప్రారంభమై నేటికి పదమూడు రోజులైనా చర్చలలో నెలకొన్న ప్రతిష్టంభన తొలగక పోవడంతో ప్రధానితో చర్చించి ఒక పరిష్కార మార్గం లభించేటు చూడడానికి ఎఐటియుసితోపాటు మరి కొందరు నాయకులు మరోసారి యత్నాలు ప్రారంభించారు.

ప్రధాని ఇందిరాగాంధీ నేడు పార్లమెంటు శ్రీనగర్‌నుండి తిరిగి వచ్చారు కాబట్టి సమ్మె సంక్షోభానికి ప్రభుత్వం తిరస్కరించిన మీదటనే మాత్రమే రాగలవని రైల్వేసిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సమితి నాయకులు భావిస్తున్నారు.

సమ్మెను విరమింపజేయడానికి ప్రభుత్వం జరిపిన యత్నాలు విఫలమైనాయనీ, సమ్మె చేస్తున్న ఉద్యోగులపైన, వారి కుటుంబాలపైన తీవ్రమైన నిర్బంధకాండను ప్రయోగిస్తున్నదని సమితి విమర్శించింది.

రైల్వే సిబ్బందిపట్ల సుముఖత సూచకంగా రేపు దేశవ్యాప్తంగా 'నిర్బంధ వ్యతిరేక దినం' జరపనున్నారు.

జాతీయ సమన్వయసమితి సర్వత్రా సంగ్రహ ఎలక్షన్ యత్నానికి సంబంధించిన ఇతరులు పరిష్కార సాధనకు మరోసారి యత్నిస్తున్నట్టు శ్రీ ఎస్. ఎ. డాంగే తెలిపారు.

రైల్వే సమ్మె పరిష్కారానికి ప్రధానికి ఎన్నో మార్గాలు సూచించడం జరిగింది. కాని సమ్మె విరమించాలని కోరడం తప్ప అమె తన అభిప్రాయమేమిటో సూచన పాయంగానయినా ఇంతవరకూ సూచించ లేదని శ్రీ డాంగే అన్నారు "ప్రస్తుత పరిస్థితులలో ఇది చాలా అస్పష్టమైన పని. పైగా ప్రభుత్వం చెప్పుతుంది వింటనే ఎటి హామీలు లభించనిదే ఇది అసలే సాధ్యంకాదు" రేపు తాను ఈ విషయంపై ప్రధానికి లేఖ వ్రాయనున్నట్టు శ్రీ డాంగే తెలియజేశారు.

సమ్మె జేస్తున్న రైల్వే ఉద్యోగులపై తీవ్ర నిర్బంధ కాండ ప్రయోగిస్తున్నారని శ్రీయుతులు ఎన్ ఎమ్ జోషీ, సుధీర్ ముఖర్జీ నేడు ప్రధానికి లేఖలు వ్రాశారు. కార్మిక సంఘటనను కూడా వారు తమ లేఖలో ఉదహరించారు.

నిర్బంధ వ్యతిరేక దినం

కేంద్ర కార్మికశాఖ స్థలం లేదు దేశవ్యాప్తముగా 'నిర్బంధ వ్యతిరేక దినం' జరపనున్నారని జాతీయ సమన్వయ సమితి ప్రకటించింది.

రైల్వే సిబ్బంది పోరాటాన్ని తీవ్రతరం చేయాలని నేడు ఇక్కడ రెండు గంటల పాటు సమావేశమైన సమన్వయ సమితి నిర్ణయించింది.

సమ్మె విరమించినట్టు ఏ సంఘం ప్రకటించినా 'శాతరు' చేయకూడదని జాతీయ సమన్వయ సమితి పాటించిన తీరోరాటాన్ని మరే సంఘమూ విరమించజాలదని సమితి ప్రకటించింది.

డివిజనల్ స్థాయిలోని కొన్ని సంఘాలనాయకులెవరో చేసిన సమ్మె విరమణ ప్రకటనలను సిబ్బందిని పెడత్రోవ పెట్టే నిమిత్తం రైల్వేబోర్డు సంపుతున్నదని సమితి పేర్కొన్నది.

తూర్పు, పశ్చిమ పాంతాలలో రైల్వే ఉద్యోగులకోసం గాలింపు చర్యలు జరుపుతున్నారని రైల్వే శాఖలలో బీభత్సకాండ సృష్టిస్తున్నారనీ, ప్రభుత్వం అనుసరిస్తున్న ఆ నిర్బంధకాండను తిప్పికోవడానికి పోరాటాన్ని తీవ్రతరం చేయడమే మార్గమని కార్యాచరణ సమితి ప్రకటించింది.

ప్రభుత్వానికి, జాతీయ సమన్వయ సమితికి మధ్య పరిష్కారం కుదిరేవరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టంచేశారు.

అధికారప్రతినిధి ప్రకటన

పెద్దు ఎక్స్‌ప్రెస్, పాసింజరు రైళ్లను నేడు తిరిగి నడపడం ప్రారంభించాయనీ వివిధ రైల్వేలలో హాజరైన కార్మికుల సంఖ్య నేడు మరింత పెరిగిందనీ రైల్వే అధికారులు ప్రకటించారు.

తాజా ఎక్స్‌ప్రెస్, హౌరా-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్, సిలా-జమ్ము ఎక్స్‌ప్రెస్, మద్రాస్-అలీబాగ్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి నడిచాయని నేడు పునరుద్ధరించినట్టు ఆయన చెప్పారు.

బొంబాయిలో రైళ్ళు ఇంకా సరిగా నడవని స్థితి

పశ్చిమ, మధ్య రైల్వేలలో సబర్బన్ సర్వీసులకు చెందిన సుమారు 60 శాతం మంది పనికి హాజరవుతున్నారనీ వారిలో అధిక భాగం నేడు విధులకు అయితే సబర్బన్ రైళ్లను మరింత అధిక సంఖ్యలో నడిపేస్థితిలో లేమనీ బొంబాయిలో

(మిగతా 2వ పేజీలో)

దక్షిణమధ్య రైల్వేలో అధికభాగం ట్రెయిను సర్వీసుల పునరుద్ధరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 29

దక్షిణమధ్య రైల్వేలో ట్రెయిను సర్వీసుల నిర్వహణ, రైల్వే సిబ్బంది డ్యూటికి హాజరవడం సామాన్యతకంటే అధివృద్ధి అయినదని, గూడ్స్‌బండ్ల రాకపోకలను కనుబంధించినంత వరకు సాధారణ పరిస్థితి కొనసాగుతున్నదని అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు.

ప్రయాణీకుల రైళ్ళ రాకపోకలను మూతపడే యథాస్థితికి తీసుకొని రావలసి ఉన్నదని, వస్తుతం రెండువందల ప్యాసెంజరు ట్రెయిన్లు నడుస్తున్నాయని మొత్తం 800 ప్యాసెంజరు ట్రెయిన్లను నడుపవలసి ఉన్నదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు. రైల్వేలోపల్ సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్ధరిస్తారని ఇక మిగిలినదల్లా దగ్గర స్థలాలకు వెళ్ళే ట్రెయిన్లను పునరుద్ధరించడమేనని ఆయన వివరించారు.

గుంతకల్ డివిజన్‌లో పనికి హాజరు కాని సిబ్బంది సంఖ్య 14.5 శాతానికి తగ్గినది. డ్యూటీకి హాజరుకాని సిబ్బంది వాల్తేరులో 14 శాతం, సికింద్రాబాద్ డివిజన్‌లో పది శాతం ఉన్నది.

గత శుక్రవారం నుండి బొంబాయికి కొన్నిచోట్ల సరిగా నడుస్తున్నాయి.

రైల్వే సిబ్బంది సమ్మె సందర్భంగా ఇంతవరకు 9268 మందిని నిర్బంధించారు.

జాతీయ స్థాయి తెలిపినట్టు హైదరాబాద్ డ్యూటీస్ ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌ను నేడు పునరుద్ధరించారు. అంటనగరాలలో సబర్బన్ రైళ్ళు యథాప్రకారం నడుస్తున్నాయి.

నిన్న ఈ మధ్యకాలంలో 876 గుడ్స్ ఇంజిన్లు నడిచాయి. దక్షిణ రైల్వేలో గూడూరు వద్ద 1001 బ్యాగేజ్‌లను మార్చుకున్నారు. వాల్తేరులో ఆగ్నేయ రైల్వేలో 1167 బ్యాగేజ్‌లను మార్చుకున్నారు. విజయవాడలో ఒక మామిడిపండ్ల స్పెషల్ బ్యాగేజ్ అక్కడ నింపుతున్నారు.

ప్రధాని ఇందిరాగాంధీకి లేఖ

ఖుట్టో ప్రకటనపై పరిశీలన

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

భారతీయ అణుశక్తి సాధనం తొలి పాటనపరీక్షపై పాక్ ప్రధాని భుట్టో నిన్న చేసిన వ్యాఖ్యలోని అంతర్యాన్ని గురించి విదేశీవ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలన జరుపుతున్నది.

విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ శ్రీనగర్‌లో ఉన్నందున భుట్టో ప్రకటనపై అధికారికంగా ఎటి వ్యాఖ్య లభించలేదు.

టెలి కమ్యూనికేషన్ పోర్టుకు, పర్యాటకాభివృద్ధి పునరుద్ధరణపై జరిగిన దేశాల మధ్య జరగవలసిన చర్చలకు భుట్టో పనుకు వెళ్ళరని వర్గాలు భావిస్తున్నాయి.

జూన్ రెండవ వారంలో అధికారుల స్థాయిలో చర్చలు జరగాలనే మన ప్రభుత్వ సూచనకు పాకిస్తాన్ నుండి ఇంకా ఎట్టి సమాధానం అందలేదని తెలుస్తున్నది.

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

పార్లమెంటు ఇటీవల ఆమోదించిన రాజ్యాంగ 38వ సవరణ బిల్లుకు నేడు రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించింది.

నిర్బంధ పద్ధతులద్వారా కాపనసత్యాల చేత రాజీనామాలు చేయించే పద్ధతిని నిరోధించడానికి ఆ బిల్లు ప్రవేశపెట్టారు.

చైనా మలేసియామధ్య దౌత్య సంబంధాలు

కౌలాలంపూర్ మే 20 (పి టి ఐ)

మలేసియా-చైనా ప్రధానిబిక్ మధ్య దౌత్యసంబంధాలు నెలకొల్పుతున్నట్టు ప్రకటించారు.

ఇదుకు సంబంధించిన అధికారిక పూర్వపరిస్థితులు మలేసియా ప్రధాని తున్‌రజాక్ యీ నెల 28 నుండి పదిన్నర నెలలపాటు పెకింగ్‌లో పర్యటిస్తారు.

ఆసియాఫ్రికా దేశాల సంఘీభావం పెంపుదలానికి దోహదం

సెనెగల్ అధ్యక్షుడు, ప్రధాని ఇందిర మధ్య రెండురోజుల చర్చలపై అధికారుల ఆశాభావం

శ్రీనగర్, మే 20 (పి టి ఐ)

సెనెగల్ అధ్యక్షుడు లియోపోల్డ్ సెంఘార్ భారతదేశ సందర్శన, అయన ఇంత వరకూ జరిపిన చర్చల ప్రధాన అసియా ఫిరా దేశాల మధ్య సంఘీభావాన్ని దృఢతరం చేసే కృషి మరో ముందడుగు వేసినట్టు అధికార వర్గాలవారు నేడు అభివర్ణించారు.

లియోపోల్డ్ సెంఘార్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రెండురోజులపాటు ఇక్కడ చర్చలు జరిపి, ఢిల్లీకి తిరిగివెళ్ళడానికి ముందు అధికార వర్గాలవారు పెద్దగా ఆశాభావం వెలిబుచ్చారు.

సెనెగల్ అధ్యక్షుడు భారతదేశంలో పర్యటించే తొమ్మిది రోజులపాటు వివిధ స్థాయిలో చర్చలు కొనసాగుతుంటాయనీ, ఈ చర్చల వల్ల భారత-సెనెగల్ మధ్య ఇతోధిక అవగాహన అవకాశాలు ఏర్పడతాయని అధికారులు చెప్పారు.

ఇరువురి విదేశాంగ మంత్రులతో సహా ఇరుదేశాల ప్రతినిధి వర్గాలు ఆ ఏకాంతపు చోట్లు గిన్న చలనల తదనంతరపై తమతమ అభిప్రాయాలను పరస్పరం తెలియ జేసుకున్నారు. ఆ సమస్యపై భారత దేశం తన వైఖరిని సుస్పష్టంగా ప్రకటించి, ఆ విషయాలు పొరుగు గిన్ వలసవచ్చిన మొదటనుండి కనుచూపు మేరలో ఉన్నదనే దృఢ విశ్వాసం వెలిబుచ్చినది.

ప్రతినిధి వర్గాల సభ్యులు అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షించారు. భారత దేశంతోసహా పొరుగు దేశాలతో చైనా సంబంధాలను గురించి క్లుప్తంగా చర్చించారు. భారత-చైనా మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి మూడవ పక్షంలో జోక్యం చేసుకోనే ప్రతిపాదనలేవీలేవని స్పష్టమైనది.

ఢిల్లీకి తిరిగి రాక

సెనెగల్ అధ్యక్షుడు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇరుదేశాల ప్రతినిధి వర్గాలతో సహా శ్రీనగర్‌నుండి నేడుసాయంత్రం ఢిల్లీకి తిరిగి రారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడిగా గిస్కార్డ్ ఎన్నిక

పారిస్, మే 20 (యు. పి. ఐ)

ఫ్రాన్స్ అధ్యక్షుడిగా వాలెరిగిస్కార్డ్ డి ఎస్టేంగ్ ఆదివారంనాడు ఎన్నికైనారు సోషలిస్టు అభ్యర్థిని అతిస్వల్ప మెజారిటీతో ఆయన నోడించారు.

సోషలిస్టు అభ్యర్థి మిటెరాండ్‌కు 49 శాతం ఓట్లు రాగా గిస్కార్డ్‌కు 50 శాతం ఓట్లు వచ్చాయి. గిస్కార్డ్ దక్షిణ పక్షానికి చెందిన వారు.

1980లో అమెరికా అధ్యక్ష ఎన్నికలలో కెన్నెడీ విజయాన్ని 118660 ఓట్ల తేడాతో నోడించిన తరువాత, పశ్చిమ ప్రజాస్వామిక రాజ్యాలలో ఇంతతక్కువ మెజారిటీ అధ్యక్ష పదవికి ఎన్నికకావడం ఇదే.

'రాష్ట్ర బడ్జెట్‌ల'లో తరుగు భర్తీకి ప్రత్యేక సహాయం ప్రసక్తిలేదు

అదనపు వనరుల సమీకరణకు పూనుకోవడమే మార్గమని కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

బడ్జెట్ తరుగుదల భర్తీకయినదానికి ప్రత్యేక సహాయం లభించేటట్టు సిలో కేంద్రం లేదని రాష్ట్రాలకు స్పష్టంగా తెలిపారు.

వివిధ రాష్ట్రాలు ప్రతిపాదించిన వర్తమాన సంవత్సర బడ్జెట్‌లలోని లోటును చూసి కేంద్రం కొంత అసంతృప్తి వ్యక్తం చేసినది.

ప్రస్తుత సంవత్సరంలోనే అదనపు వనరుల సమీకరణకు తీవ్రంగా కృషిచేయవలసిందని, బడ్జెట్‌లలో తరుగుపూడ్చు కొనడానికి చర్యలు గైకొనవలసి దనిసూచిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి చవాన్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు దానిపై లేఖలు వ్రాశారు.

ప్రస్తుత దుస్థితులు పరిస్థితులు ప్రత్యేకమైనవి కాని, అంత పాదావ్యతలేని కార్యక్రమాలపై వ్యయాన్ని తగ్గించి వేయవలసి దనకూడా చవాన్ కోరారు.

పథకాలకు కార్యక్రమాలకు నిధులను సమకూర్చుకోవడం కోసం అదనపు వనరులను సమీకరించుకోవలసిందని ముఖ్యంగా వ్యవసాయరంగంపై పన్నులద్వారా ఆ వ్యయాలను సమీకరించుకోవలసిందని ఆయన సూచించారు.

1974-75వ ఆర్థిక సంవత్సర ఆరంభంలో మొత్తం అన్ని రాష్ట్రాల బడ్జెట్‌లలోనూ 267 కోట్ల 15 లక్షల మేర లోటు కనిపించిందని, సంవత్సరం అంతరుతులోటు బాగా ఎక్కువవుతున్నదని, అదనపు వనరులు సేకరించుకు యత్నాలకూడాలేవని రాష్ట్రాల బడ్జెట్‌లు పరిశీలనలో తేలింది.

ఆరు మాసాల్లోగా భూసంస్కరణల అమలు

మంత్రి రాజారామ్ ప్రకటన

నిజామాబాద్ మే 20

ఆరు మాసాలలోగా భూసంస్కరణలను అమలుపరిచి, మిగులభూములను భూములు లేని పేదలకు పంచిపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వము కృతనిశ్చయంతో ఉందని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ అన్నారు

నిజామాబాద్ రక్షణ సేనా సహకార సంస్థ ఇటీవల ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

శాసన సభ్యుడు శాంకర్ భట్టడర్‌రావు మాట్లాడుతూ జిల్లాలోని వెనుకబడిన సంస్థలలో ఇళ్ళ స్థలాలను సమకూర్చాలని అన్నారు.

మాజీ శాసన సభ్యుడు శ్రీ కె. వి గంగాధర్ తమ ఉపన్యాసంలో రక్షణకు ఎక్కువ సౌకర్యాలను కల్పించవలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు

శ్రీ జి పట్టాభిరామయ్య మాట్లాడుతూ 240 మంది సభ్యులతో 7 వేల మూల ధనముతో తరుణక జనసేవా సహకార సంస్థను నిర్మించినట్లు చెప్పారు.

తరువాత మంత్రి 95 మంది సహకార సంస్థ సభ్యులకు ఒక్కొక్కరికి 500 రూపాయల విలువగల ఇస్త్రీ పెట్టెలను పంచి పెట్టారు.

ప్రభుత్వ దమననీతి పట్ల నిరసనగా 24 నుండి ధర్నా కార్యక్రమం

సోషలిస్టుపార్టీ పిలుపు

న్యూఢిల్లీ, మే 20 (పి.టి.ఐ)

రైల్వే సిబ్బందితో చర్చలకు ప్రభుత్వ మొప్పుకోవట్లు ప్రభుత్వంపాటిస్తున్న దమన నీతిపట్ల నిరసన తెలియజేయడానికి ఈనెల 24వ తేదీనుండి మూడు రోజులపాటు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ఎదుట "ధర్నాలు మెరాప్‌లు" జరపాలని సోషలిస్టుపార్టీ తన శాఖలను ఆదేశించింది.

నిర్బంధ వ్యతిరేక దినం జరపాలని రక్షణ శాఖ సిబ్బందికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బందికి మద్దతుగా పాదాహిత వదర్శనలలో పాల్గొనదలుచుకున్న రక్షణ శాఖ సిబ్బందికి విజ్ఞప్తి చేసినట్టు సంఘ నాయకులు శ్రీయుతులు ఎన్.ఎమ్ జోషీ, ఎస్ ఎమ్ జోషి ప్రభృతులు చెప్పారు.

అరెస్టయిన లేక ఉద్యోగాలు కోల్పోయిన రైల్వే ఉద్యోగుల కుటుంబాలను ఆదుకొనే నిమిత్తం ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వాలనికూడా రక్షణ శాఖ సిబ్బందికి విజ్ఞప్తి చేసామని వారు చెప్పారు.

రైల్వే సిబ్బంది సహాయానికై కొచ్చిన్‌లో కేంద్రం

కొచ్చిన్, మే 20 (పి టి ఐ)

సమ్మె చేస్తున్న రైల్వేకార్మికులకోసం ఇక్కడ ఏర్పాటుచేసిన సహాయక కేంద్రానికి మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ నిన్న పాంతోత్సవం చేశారు.

కేరళలోని ఐదు కేంద్ర కార్మిక, సిబ్బంది సంఘాలు సంయుక్తంగా నిర్వహించే తొమ్మిదవసహాయక కేంద్రాలలో ఇది మొదటిది.

వివిధ కార్మికసంఘాల నాయకులనిన్న ఇక్కడ సమావేశమై గైకొన్న నిర్ణయం మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు ఈ కేంద్రాలలో రైల్వే కార్మికులకు నియమిత ఇతర అవసరసహాయం పంపిణీ చేస్తారని హెడ్ ఎం ఎస్ నాయకుడు శ్రీ తంపన్ థామస్ చెప్పారు.

ట్రివేండ్రం, కొల్లాం, కొట్టాయం, తిరూర్, కాలికట్, అలవాయ్, పాలక్కాడ్, కన్నూర్‌లలో త్వరలోనే మిగతా కేంద్రాలను ప్రారంభిస్తారు.

ఎ ఐ టి యు సి; యు. టి యు. సి; సి.ఐ.టి.యు; హెచ్ ఎం ఎస్. మరికొన్ని కార్మికసంఘాల ప్రతినిధులు, నాయకులు, నిన్నటి సమావేశానికి హాజరయారు.

రైల్వేమంత్రాలపై రైలు సేవనమందు 'ధర్నా'ల జరపాలనికూడా సమావేశంలో నిర్ణయంగైకొన్నారు

విదేశీ యాత్రకు వెళ్లిన పి. వి. నరసింహారావు నేడు నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 20

అమెరికాలోను, ఆరు యూరోపియన్ దేశాలలోను నెలరోజులపాటు పర్యటనను ముగించుకొని ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రేపు సాయంత్రం రాష్ట్ర రాజధానికి తిరిగి వస్తారు.

యూరోప్‌లోని వివిధ విశ్వ విద్యాలయాలు, అమెరికాలోని హార్వర్డ్ కొలంబియన్ అధ్యాపకులు ఆయన, ఈ పర్యటన జరిపారు. పెక్కు విశ్వవిద్యాలయాలలో ఆయన ఉపన్యాసాలు ఇచ్చారు.

ఈ నెల 10వ ఢిల్లీ చేరుకున్న శ్రీ నరసింహారావు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, రాష్ట్రపతి శ్రీ వి. వి గిరి, కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ తదితర కేంద్ర నాయకులతో దర్శనం జరిపారు.

అణుశక్తి సాధనం పరీక్షపై విదేశీ పత్రికల విభిన్న వ్యాఖ్యలు

న్యూఢిల్లీ మే 20 (పి టి ఐ)

భారతీయ అణుశక్తి సాధన పరీక్షను పసిఫికంలోని కొన్ని పనుల పత్రికలు సమర్థించగా మరికొన్ని పత్రికలు విమర్శించాయి. దేశ ఆర్థిక రంగంలో వైఫల్యాలను ఎత్తి చూపాయి.

పసిఫికంలో అణుశక్తిగల అగ్రరాజ్యాల కోసరే భారతదేశం పేలుడాన్ని జరిపిందని దినపత్రిక "అట్లాంటా" నిమ్రించింది. "ఈ పరీక్షవల్ల పాకిస్తాన్‌కు ముప్పు ఏర్పడినట్లు సామ్యవాద దేశాలు చేసున్న ఆరోపణలు" ఈ పత్రిక అంగీకరించింది.

"భారత ఉపఖండం సమగ్రమైన ఏకఖండమని సామ్యవాదుల పెద్దతూస్వాములు, పెంపుటబరిదారు తుమ్మెక్కియి ఈ ఉపఖండాన్ని ముక్కలు ముక్కలుగా చేశారని మా అభిప్రాయం ఎదిసేయబడినా, అణుశక్తిని శాంతియుతంగా స్వప్రయోజనాలకేవినియోగిస్తామని అణ్వస్త్రాలు తయారు చేయబోమని భారత దేశం స్పష్టంగా ప్రకటించింది."

"భారత దేశం ఆధ్యాత్మిక చింతనగల దేశం అందుకనే భారతదేశం ఈ అణుశక్తిని తన ఉపఖండంలోని అందరు మానవుల సంక్షేమానికి వినియోగిస్తుందని ఆశిస్తుంది. ఈ పరీక్షను ఆసియా ఖండపు శాంతికి ఉపయోగపడేలా వినియోగిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని ఈనాడు పత్రిక వ్రాసింది

భారత దేశం అణుశక్తి సాధన పరీక్ష ద్వారా వైజ్ఞానిక రంగంలో సాధించిన అభివృద్ధిని దేశంలో ఆహారరంగంలో వైఫల్యాలతోనూ ఆర్థిక పెరుగుదల సమస్యలతోనూ పోల్చి తులిగా దేశి త్రోపి పత్రిక న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఈ పరీక్షను అభివర్ణించింది.

న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయ వ్యాసంలో అణుశక్తి రంగంలో భారత దేశం సాధించిన విజయాన్ని విమర్శించుతూ అయుధ బలాన్ని పెంపొందించుకొనడానికి సంపదలను ఈ విధంగా దుర్వినియోగం చేయడంవల్ల 60 కోట్ల భారతీయులు ఇంకా దారిద్ర్యంతో కృంగి పోగలరని అభిప్రాయ పడినది.

అణ్వాయుధ సంపత్తికల అగ్రరాజ్యం భారతదేశం రూపొందడం పై ఈ సంపాదకీయ విమర్శ తీవ్రంగా ఉన్నది. భారత విజ్ఞానికి సాంకేతిక అభివృద్ధి మౌలికమైన అదేశపు అపార ఆకాశ సమస్యలను పరిష్కరించలేక పోయినందున ఈ సంవత్సరంలోనే ఇక పాతను పట్టుకొని అయుధదేశవలసి రాగలదని ఈ పత్రిక వాసింది.

దిక్కులోతున్న భారత ప్రభుత్వం తాను పరిష్కరించలేక వివలమైన సమస్యలపైనుండి ప్రజల దృష్టిని మళ్ళించి రాజకీయంగా బలాన్ని పెంపొందించుకొని ప్రజల అందరు సమకూర్చుకోవడానికి ఈ పరీక్షజరిపిందని 'లండన్ టైమ్స్' పత్రిక వ్యాఖ్యానించింది.

ఈ పరీక్ష శాంతియుత ప్రయోజనాల సాధన కోసం చేసినదేనని చెప్పి బోనియట్ పత్రిక ఈ ప్రయోగం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

1963లో నైరాదేశితో హోరాహోరీ యుద్ధం జరిగిన ఇంకా స్మృతి పథంలో మెదలుతూ ఉండడమేగాక నేడు ఆర్థికపరమైన ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న భారత దేశానికి నేడు తలెత్తకొని విదూరంగానిలిచి గర్వంగా ముందుకు సాగడం అవసరమైనదని సింగపూర్‌కు చెందిన ఆంగ్ల దినపత్రిక "స్ట్రెయిట్ టైమ్స్" వ్యాఖ్యానించింది.

కొత్త ప్రాజెక్టులు చేపట్టరాదని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

నిర్మాణంలో ఉన్న పథకాలు ముందు పూర్తి చేయదలచినట్టు ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)
మహబూబ్‌నగర్, మే 20

మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నాగర్‌కర్నూలు బహిరంగ సభలో చెప్పారు.

ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి అయ్యే వరకు కొత్త ప్రాజెక్టుల నిర్మాణం జేపట్టరాదని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఈ సంవత్సరం 11 కోట్ల రూపాయలు వెచ్చే సంవత్సరం 16 కోట్ల రూపాయలు ఇచ్చు జేయగలదని చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలలో కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని కూడా చెప్పారు.

పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదించబడగానే భూకమతాల పరిమితుల చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయగలదని, అంతకు ముందే ప్రభుత్వ భూములు పంపిణీ పూర్తి కాగలదని ముఖ్యమంత్రి అన్నారు.

జాతీయ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వానికి యత్నిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రంలో రెండు అందోళనల వలన తంగా అభివృద్ధి కుంటుపడినదని, విద్యార్థుల భవితవ్యం ఆశనమైనదని ముఖ్యమంత్రి విచారం ప్రకటించారు.

ఇరుదులతో పోల్చితే ఎక్కువ జీతాలు పన్నా రైల్వే సిబ్బంది, బ్యాంక్ ఇన్సూరెన్స్ కేంద్ర ప్రభుత్వ శాఖల సిబ్బంది సమ్మెలు చేయడం విచారకరమని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకు ముందు శ్రీ వెంగళరావు నాగర్‌కర్నూలులో ప్రసూతి కేంద్రానికి శంకుస్థాపన చేసారు.

శ్రీ కె. కే. రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించగా శ్రీ వి. ఎన్. గౌడ్ సందర్భ సమర్పణ చేసారు.

సాంస్కృతిక వినిమయ ఏర్పాట్లుపత్రాలపై భారత, చెక్ల సంతకాలు

న్యూఢిల్లీ, మే 20 (పి టి ఐ)

సాంస్కృతిక వినిమయ కార్యక్రమానికి సంబంధించిన అధికార పత్రాలపై భారత, చెకోస్లోవేకియాలు నేడు ఇక్కడ సంతకాలు చేసాయి. 1974-76 సంవత్సరాల మధ్య కాలానికి ఆ ఏర్పాట్లు వర్తిస్తాయి.

విప్లవ రచయితలు నలుగురిపై కుట్ర కేసు

హైదరాబాద్, మే 20 (పి.టి.ఐ)

హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ రజిస్టర్ చేసుకున్న కుట్ర కేసు సంబంధంగా నలుగురు విప్లవ రచయితలతో సహా ఏడుగురు వ్యక

జ్ఞానపీఠ సంగం

మంగళవారం, మే 21

స్వస్తిశ్రీ జ్ఞానభూమి ఆనందవత్సర వైశాఖ అమావాస్యరాత్రి గం. 2.04 నిం॥ వరకు తదుపరి జ్యేష్ఠ శుక్ల పాడ్యమి తరువాత ఉదయం గం. 8.48 నిం॥ వరకు తత్పశ్చాత్ కృత్తిక నక్షత్రం రాత్రి గం. 3.00 నిం॥ వరకుండి గం. 9.30 నిం॥ వరకు దినమంతయు సర్వసాధారణముగా గడపవలెను.

ఉదయము శ్రీరంగ మంగళ విషయములకూ, గృహవాస్తవ యందు మాత్రమే ప్రాయశ్చిత్తములకూ తగినదికాదు

మధ్యాహ్న పాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ ఉపాంగ పనులకు తగినవి కావు.

వ్యాపార రంగంలో నిండి ఇంగారములు యథాతథముగా నుండుట. మూలధనం, మూలధనిలు, ప్రతి, ఆదివారాల స్థితులు క్షీణత తగ్గును.

ఆంధ్ర భూమి

మంగళవారం, 21 మే 1974

వశీకృత సూక్ష్మ శక్తి

దేశం సకల విధాలా కొడిగట్టి పోతున్న తరుణంలో, సర్వులు నిరాశా నిస్పృహలు ఆవహించుకొన్న సమయంలో, క్రితందటి శనివారం మన అణుశక్తి శాస్త్రజ్ఞులు, "నిలువరా నీజాతి నిండు గర్వమ్ము" అనే తీరులో అపూర్వమయిన విజయాన్ని సాధించి దేశ జనావళి హృదయాల్ని పులకాంచితం చేశారు. పరమాణు శక్తిని శాంతియుతమైన నిర్మాణాత్మక కార్యక్రమాలకు ఉపయోగించే అణు సాధనాన్ని నిర్మించి, దాని పాటవాన్ని విజయవంతంగా పరీక్షించారు. మన ప్రయోగం జయప్రదంగా ముగిసింది; దేశం వాళ్లకెంతో రుణపడి ఉంది; కాదనడానికి వీలులేదు. మన అణుశాస్త్రజ్ఞుల శక్తి సామర్థ్యాలలో ప్రపంచంలో పేరొందిన శాస్త్రజ్ఞులకు ఎంత మాత్రమూ తీసిపోరని పూర్తిగా రుజువు చేశారు. శనివారం నాటి ప్రయోగంతో మన అణుశక్తి సముపార్జనా కార్యక్రమం ప్రత్యేకంగా ముందడుగు పొగిండి. మన సంతోషాన్ని ద్విగుణీకృతంచేసే అంశం ఇంకొకటుంది. సాదనాన్ని పూర్తిగా మనశాస్త్రజ్ఞులే నిర్మించారు. యంత్ర పరికరాలూ, మన సామగ్రి నూటికి నూరు పాళ్లూ ఇక్కడివే. పరసహాయం ఎంతమాత్రమూ లేదు. స్వావలంబన కోర్కెకు ఇది మనమైన సాఫల్యం. ప్రతి చిన్న వస్తు నిర్మాణానికి విదేశ సాంకేతిక సహాయ సహకారాలను తెచ్చుకుంటున్న నేటి దుర్దశలో స్వయంశక్తితో మనతరం విజయాన్ని సాధించిన మన అణుశాస్త్రజ్ఞులు దేశానికే మార్గదర్శకులయినారు.

శనివారంనాడు రాజస్థాన్ ఎడారి శూగర్భంలో ప్రేల్చివేసి యుద్ధంలో పనికొచ్చే మారణాయుధంకాదు, ఐతే అవసరమైనవారు మన శాస్త్రజ్ఞులు అణుబాంబులను సైతం తయారుచేయగలరు. అణ్వస్త్రాలను తయారు చేసే ఉద్దేశం మన ప్రభుత్వానికి ఎన్నడూలేదు. ఐనప్పటికీ మన రక్షణ పాటవానికి కొత్త శక్తి అవసరమయితే దేశూరుతుందని రుజువయింది. అంతర్జాతీయ ఒడంబడికల ప్రకారం మన ప్రభుత్వం శాంతియుతమయిన అణుశక్తి వినియోగానికే కట్టుబడిఉంది. మన అణు శాస్త్రజ్ఞులు ఆ మార్గంలోనే కృషి చేశారు. 1981లో జవాహర్ లాల్ ఎంతో దూరదృష్టితో ఊహించి, దేశంలో అణుశక్తి అభివృద్ధిచేసుకోవడం తవిష్యత్తుకు ఎంతో మంచిదని దేశానికి ప్రబోధించారు. మారణకాండకు అణుశక్తిని వినియోగించడం భారతదేశం అభిమతంకాదని ఆయన స్పష్టం చేశారు; అలా ఎవరు వినియోగించినా భారత దేశం వ్యతిరేకిస్తుందన్నారు. శాంతి ప్రయోజనాలకు మాత్రం అణుశక్తి చాలా అవసరం, లేకపోతే దేశం ముందడుగువేయలేదని నెహ్రూ ఉద్బోధించారు. ఆనాటి నెహ్రూ కలలో కొంత భాగం మొన్న శనివారంనాడు ఫలించింది ఐతే మొన్నటిది కేవలం ప్రయోగం మాత్రమే. సత్ఫలితాలు అందడానికి ఇంకా చాలా కృషి జరుగాలి.

యదార్థం ఇలాఉండే కొన్ని రాష్ట్రాలుఎందుకోగాని మనచర్య పట్ల తీవ్రమయిన ఆక్షేపణ తెలిపాయి. తక్కినవటుంచి జపాన్ ఆక్షేపణ మహా విడ్డూరమైనది. భారతదేశం అణుపరీక్ష జరిపినందుకు జపాన్ ప్రభుత్వం తన విచారాన్ని ప్రకటించింది. అణుప్రయోగాలు ఏదేశం చేసినా జపాన్ వ్యతిరేకిస్తుందట భూమిపైనా, ఆకాశంలోనూ పరీక్షలు జరుపరాదని ఒప్పందం ఉంది. అంతేకాని భూగర్భ పరీక్షలమీద నిషేధంలేదు ఆ సంగతి తెలిసికూడా జపాన్ మనల్ని ఆక్షేపిస్తున్నది; పైగా ఇందులోకి రాజకీయాలు మోసుకొచ్చి, ఈ ప్రయోగం భారత ఉపఖండంలోని రాజకీయపరిస్థితికి భంగం కలగదనే ఆశాభావాన్ని వ్యక్తీకరించింది. మొన్నటి పరీక్షకు రాజకీయాలతో నిమిత్తం లేదు. అది కేవలం సాంకేతిక, వైజ్ఞానిక వ్యవహారం లేనిపోనిభయాలతో జపాన్ బాధపడటం అనవసరం. అమెరికా ఆక్షేపణ తెలుపడంలో ఆశ్చర్యంలేదు. అమెరికన్ పెద్దన్నయ్యకు మనమీద వల్లమాలిన ప్రేమ. సర్వదా అతగాడి అదుపాజ్ఞలలోఉండాలిగాని మనం స్వశక్తిమీద ఆధారపడి ప్రగతి సాధించరాదు. కనీసం శాంతియుత ప్రయోజనాలకైనా అణుశక్తిని మనం వినియోగించుకొనకూడదు; అతడికి కోపం వస్తుంది. ఇక పాకిస్తాన్ ప్రధాని భుట్టోగారి సంగతి సరేసరి. మొన్న పత్రికా విలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ, ఇండియా అణుపరీక్షజరిపినంత మాత్రాన పాకిస్తాన్ భయపడదన్నారు; ఆందోళన అంతకంటే పడదట. మన శాస్త్రజ్ఞులు అణు సాధన పాటవాన్ని పరీక్షించింది పాకిస్తాన్‌ను భయపెట్టడానికి కాదు. ఎవరైనా అనవసరంగా భయపడితే అందుకు మనశాస్త్రజ్ఞులు బాధ్యులుకారు, ఒక సత్సంకల్పంతో, శాంతియుత ప్రయోజనాల సాధనార్థం మన శాస్త్రజ్ఞులు కృషిచేస్తున్నారు. భారత ఉపఖండంమీద ఇండియా పెత్తనాన్ని పాకిస్తాన్ సహించబోదని భుట్టోగారు అన్నారు ఉపఖండంమీద పెత్తనాన్ని దిలాయించాలనే సంకల్పం మన ప్రభుత్వానికి లేదు ఐతే, జాగోళిక యదార్థాన్ని తారుమారు చేయడం భుట్టోగారికి అసాధ్యం, అది ఆయనకు తరంకానిపని; ఉక్రోషం అనవసరం.

అమెరికాలోని న్యూయార్క్ టైమ్స్ పత్రిక మన అణుపాటవ పరీక్ష సంగతి వినగానే ఒక సంపాదకీయంవ్రాసి బోలెడంత అక్కసు వెళ్లబోసుకుంది. ఆహారరంగంలోను, జనాభా నియంత్రణ విషయంలోను పూర్తిగా వివలమైన భారతదేశం కేవలం దర్పప్రదర్శనకోసం అణుపాటవ పరీక్ష జరిపిందని ఆ పత్రిక వ్యాఖ్యానం, ఇలాంటి పరీక్షలద్వారా భారతీయ శాస్త్రజ్ఞులు తమ మేధాశక్తిని వృధా చేస్తున్నారట. దర్పప్రదర్శన అలవాటు మనకులేదుకాని అమెరికన్లకు నిండుగాఉంది. ఎవరిలో పాలు వైపల్యాలు కారికుంటాయి సర్వమంగళ గుణపరిపూర్ణమయిన దేశం సృష్టిలో ఉండదు. మన లోపాల్ని మనం కప్పిపుచ్చుకోవడంలేదు. వాటిని దాచుకోవడంకూడా అసాధ్యం. చాలా లోపాలున్నాయి గనుక ఒక మహత్తర విజయాన్ని చురుకనదేయడం కుసంస్కారంగాని సహృదయత కాదు. ఒక వర్ధమాన దేశం స్వశక్తితో అణు విజ్ఞానశాస్త్రంలో అభివృద్ధి సాధిస్తున్నందుకు అమెరికాకు అక్కసుగా ఉంది. అంతమాత్రాన మన ప్రగతి ఆగదు. ఒకవేళ ఆగితే అది మనలోపం. అంతేగాని అమెరికాను సంతృప్తిపరచడానికి మనం మన కార్యక్రమాల్ని విరమించుకునే ప్రసక్తి లేదు.

వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో స్వశక్తితో అభివృద్ధి సాధన

అణ్వస్త్రాన్ని విజయవంతంగా ప్రయోగించిన భారతదేశం సమర్థతను గురించి అంచనాలు

న్యూఢిల్లీ, మే 20 (పి.టి.ఐ)

భారతదేశం మొట్టమొదటి అణ్వస్త్రాన్ని గత శనివారంనాడు ప్రయోగించడంతో వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో స్వశక్తిపై నిలబడగలిగే అవకాశాలు ఉన్నాయని స్పష్టమవుతున్నది.

ఈ అణ్వస్త్ర ప్రయోగం ద్వారా భారతదేశం అణుశక్తిని పొందిన పరిణతిగలదేశం అని నిరూపణ అవుతున్నది.

భారతదేశంలో అణుశక్తిసంబంధమైన పారంపర్యమైన వాదనలు కూడా స్వశక్తిపై ఆధారపడడమే లక్ష్యంగా ఉన్నవి.

ఆమెరికా క్షిపణి శాస్త్రజ్ఞుడు ఎంత ప్రయత్నమైనదో సరిగ్గా అణుశక్తి అంతగా కూడా అంతే ముఖ్యమైనదని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ అయనకు అణుశక్తి ప్రయోజనాలను వివరించిన డాక్టర్ హోమీభాభా భావించారు.

ఇస్రో పరిపాలన భారత్ దేశానికి అవిరి యంత్రంద్వారా ఏర్పడిన పారిశ్రామిక విప్లవ ఫలితాలను అందించినట్లే కూడా అదుపడిన విస్ఫోట అణ్వస్త్రం ద్వారా కలిగే విప్లవ ఫలితాలను భారతదేశానికి ముందుగానే అందిపుచ్చుకోవాలని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ భాభా కూడా నిశ్చయించుకున్నారు.

1961లో నెహ్రూ ఒక ప్రకటనచేస్తూ "అణుశక్తి శక్తివ్యయంలో గొప్ప పాత్ర నిర్వహించనున్నది ఇక్కడగాని మరోచోటగాని యుద్ధాలలో అణ్వస్త్రాలను ఉపయోగించడానికి మేము సిద్ధంగా లేము. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించవలసియున్నది తూర్పుప్రాంత అణుశక్తి కార్యక్రమాన్ని కొనసాగించిన పక్షంలో కొద్ది సంవత్సరాలలో దాని ప్రయోజనాలను పొందగలుగుతాము లేకుండే గతంలోవలెనే వెనుకబడిపోతాము" అన్నారు.

అణుశక్తి పారదర్శకత విదేశాల సహాయం పొందిన సమయంలో సైతం మన అణుశక్తి కార్యక్రమం ఆశయం స్వశక్తిపై ఆధారపడడమే అందువలనే దేశంలో మౌలిక పరిశోధన, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి కావలసి వారిదరూ కృషిచేశారు. కాబట్టి అణుశక్తి కమిషన్ చైర్మన్‌గా ఉండగా పార్శ్వమైనదంతకరకు అణుశక్తి సాధన యంత్ర పాటవాన్ని పొందగలిగి సైతం దేశంలోనే తయారు చేసేందుకు కృషి చేశారు.

1968లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం జరిగినప్పుడు ఆ ఒప్పందంపై సంతకం చేయడానికి భారతదేశం నిరాకరించింది అయితే అణ్వస్త్రాలను శాంతియుత ప్రయోజనాలకే భారతదేశం ఉపయోగిస్తుందా లేదా అనే విషయాన్ని అణ్వస్త్రాలు కల దేశాలు పరిశీలించడానికి అభ్యంతరమేమీ లేదని మా తరం భారతదేశం ప్రకటించింది. ఈ కారణంగా అణుశక్తి సాధనకు అవసరమైన ముడి పదార్థాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడంలో కూడా కొంత అవరోధం ఏర్పడింది.

కాంపూర్‌లోని అణుశక్తి కర్మాగారానికి యురేనియం సరఫరా చేయడానికి భారత-అమెరికా ఒప్పందం క్రింద అమెరికా సమ్మతించడమే కాక కాంపూర్ కర్మాగారాన్ని తనిఖీ చేయడానికి కూడా అమెరికాకు అధికారం ఇవ్వడం వేర ముడి పదార్థాలను దిగుమతి చేసుకోవడంలో అవరోధం కలగలేదు. కాని మన దేశానికి అంతకు పూర్వం "కారోదకం" సరఫరా చేస్తున్న కెనడా మాత్రం కొన్ని సమస్యలు తీసుకొని వచ్చింది అణ్వస్త్రాల్ని ఒప్పందంపై సంతకాలుచేసే ఉప్ప భారోదకాన్ని సరఫరాచేసే విషయంలోనే కొద్ది సంవత్సరాలలో దాని ప్రయోజనాలను పొందగలుగుతాము లేకుండే గతంలోవలెనే వెనుకబడిపోతాము" అన్నారు.

అణుశక్తి పారదర్శకత విదేశాల సహాయం పొందిన సమయంలో సైతం మన అణుశక్తి కార్యక్రమం ఆశయం స్వశక్తిపై ఆధారపడడమే అందువలనే దేశంలో మౌలిక పరిశోధన, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి కావలసి వారిదరూ కృషిచేశారు. కాబట్టి అణుశక్తి కమిషన్ చైర్మన్‌గా ఉండగా పార్శ్వమైనదంతకరకు అణుశక్తి సాధన యంత్ర పాటవాన్ని పొందగలిగి సైతం దేశంలోనే తయారు చేసేందుకు కృషి చేశారు.

1968లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం జరిగినప్పుడు ఆ ఒప్పందంపై సంతకం చేయడానికి భారతదేశం నిరాకరించింది అయితే అణ్వస్త్రాలను శాంతియుత ప్రయోజనాలకే భారతదేశం ఉపయోగిస్తుందా లేదా అనే విషయాన్ని అణ్వస్త్రాలు కల దేశాలు పరిశీలించడానికి అభ్యంతరమేమీ లేదని మా తరం భారతదేశం ప్రకటించింది. ఈ కారణంగా అణుశక్తి సాధనకు అవసరమైన ముడి పదార్థాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడంలో కూడా కొంత అవరోధం ఏర్పడింది.

కాంపూర్‌లోని అణుశక్తి కర్మాగారానికి యురేనియం సరఫరా చేయడానికి భారత-అమెరికా ఒప్పందం క్రింద అమెరికా సమ్మతించడమే కాక కాంపూర్ కర్మాగారాన్ని తనిఖీ చేయడానికి కూడా అమెరికాకు అధికారం ఇవ్వడం వేర ముడి పదార్థాలను దిగుమతి చేసుకోవడంలో అవరోధం కలగలేదు. కాని మన దేశానికి అంతకు పూర్వం "కారోదకం" సరఫరా చేస్తున్న కెనడా మాత్రం కొన్ని సమస్యలు తీసుకొని వచ్చింది అణ్వస్త్రాల్ని ఒప్పందంపై సంతకాలుచేసే ఉప్ప భారోదకాన్ని సరఫరాచేసే విషయంలోనే మరోకారణం గాని చెప్పకుండానే భారోదకం కొరత ఏర్పడిందని అందువల్ల సరఫరాలేనీలేదని తెలుపుతూ సర్దుకున్నట్టు తెలిపేసింది. ఈ కారణంగా భారోదకానికి మరోదేశాన్ని అర్థించవలసిన అవసరం ఏర్పడటం, వలితంగా భారోదకాన్ని దేశంలోనే ఉత్పత్తి చేసుకొనే పరిస్థితి తప్పనిసరి కావడమూ సంభవించాయి. అయితే అణ్వస్త్రసాధనలో అవసరమైన సహాయక వస్తువులను దిగుమతి చేసుకొనడం కూడా కష్టమే అయింది.

అందువల్ల పొక్కరాం అణుశక్తి కర్మాగారం. ఇతర పథకాలకు సైతం అవసరమైన వస్తువులను దేశంలోనే తయారు చేసుకోవడానికి అణుశక్తి కమిషన్ ప్రయత్నించింది మరి తదార్థాలు లభ్యమైన పక్షంలో అణుశక్తి కమిషన్ అవసరాల మేరకు సాధన సామగ్రిని తయారు చేయడానికి సమర్థులైన పారిశ్రామికవేత్తలు దేశంలో ఉన్నారు. కాని మరికొన్ని ఇబ్బందులు ఎదురై తాయి. అణుశక్తి రియాక్టర్లకు కావలసిన పదార్థాలను, సరఫరా రంగం తిరిగి చేపట్టగా ఉండరాదనే ఉద్దేశంతో అణుశక్తి కార్పొరేషన్ ఉత్పత్తి పరూ పాలు గల సామగ్రిని స్వీకరించదలచిన దృష్ట్యా సామగ్రి ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను అణుశక్తి కమిషన్ నిరాకరించడం, ఆ కారణంగా అదే సమయంలో మరోరకమైన పదార్థాలను ఉత్పత్తి చేసి సంపాదించగల లాభాలను కోల్పోవడమూ జరిగాయి పరిశ్రమలశాఖవారి శాఖల విషయంలో కూడా అలాగే జరిగింది అదనపుల అణుశక్తి కార్పొరేషన్‌కు అవసరమైన పదార్థాలను కొరతరీతిలో పొందడం చాలా కష్టమే అయింది.

చివరకు గత శనివారంనాడు అణ్వస్త్రాన్ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంలో ఎంతో ఉత్సాహం పుట్టుకొచ్చిన డాక్టర్ సేథ్నా, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒక ప్రకటన చేస్తూ "ఈ అణ్వస్త్ర సాధనం పూర్తిగా మనదేశంలో తయారైనదేనని ఇది గర్వించదగిన విషయమని" అన్నారు.

అమెస్టర్‌డమ్ సభలకు గోరాకు ఆహ్వానం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, మే 20

భారత సేవకసంఘం సంఘం అధ్యక్షుడు గోరాను అమెస్టర్‌డమ్ (హాలండ్)లో ఆగస్టు 5 నుండి 9 వరకు జరిగే అంతర్జాతీయ హ్యూమనిస్టు నైతిక విలువల పునరుజ్జీవన సంఘం ఆధ్వర్యంలో ఆహ్వానించారు.

గోరా 1970లో బోస్టన్‌లో జరిగిన ఈ సంఘం సభలలో పాల్గొన్నారు గోరా జరుపబడుతున్న ఈ బహిరంగ సభలకు ఆధికంగా కొద్దిమందిని పిలిచారు విశాలాక్ష శ్రీమతి జ్ఞ మైత్రి తిరాక్షిన్ కేంద్రం పక్షమున విజయవాడకు పంపబడుతుంది.

హైద్రాబాద్ జిల్లాలో రుణాల వసూళ్ళకై కలెక్టర్ ఆదేశం

హైదరాబాద్ మే 20

ఎరువుల రాయితీకై రైతులకు ఇచ్చిన రుణాలను త్వరితగతిని వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ హైదరాబాద్ జిల్లాలోని అధికారులకు ఆదేశించారు

ఆయన ఇదివరకు ఇక్కడ జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రుణాలు లూన్ వెలాయిలోగా వసూలు కావాలన్న అని పాయాన్ని వ్యక్తంచేశారు.

పెద మొత్తాల రావలసి ఉన్న రైతుల దగ్గరి నుండి ఈ వసూళ్ళను ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు.

ఇబ్రహీంపట్నం సమితిలో రుణాల వసూళ్ళకై అభ్యర్థన

ఇబ్రహీంపట్నం మే 20

ఎరువుల రాయితీకై రైతులకుమంజూరు చేసిన రుణాలు తిరిగి త్వరలో వసూలు కావడానికి గ్రామ సర్పంచులు, ఇతరఅధికారులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఇబ్రహీంపట్నం సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. వెంకటరెడ్డి కోరారు.

ఆయన ఇటీవల జరిగిన సమితి సమావేశంలో రుణాల వసూళ్ళను సమీక్షిస్తున్న సందర్భంగా పెండింగా కోరారు సమితిలో ఏ ప్రిల్ నెలలో 172 ట్యూబెల్స్‌కు 21 లక్షలకు శత్రు చికిత్సలు జరిగినట్టు ఆయన చెప్పారు

హరిజనులకు గృహవసతి, ఆహార దాన్యాలసరఫరా మహిళా మండలుల నిర్వహణ, గ్రామ పంచాయితీలపన్నుల వసూళ్ళకు సంబంధించిన విషయాలను ఈసమావేశంలో సమీక్షించారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం

హైదరాబాద్, మే 20

ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం సమావేశం నిన్న జరిగింది.

"ఆంధ్ర గెజెట్ ఇండియా లిమిటెడ్" సంస్థకు చెందిన ప్రధాన అధికారి శ్రీ ఆర్. ఎల్. నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటేశ్ స్వాగతం చెప్పారు.

ఫొటోగ్రాఫర్ల చిత్రాలను నిరసనూ శ్రీ వి. కోదేశ్వరరావు, శ్రీ ఆర్. ఎల్. నారాయణకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

శ్రీ పి. ఎస్. రావు వందన సమర్పణ చేశారు.

పురుషులతో సమానంగా ఆస్తి హక్కు లభిస్తేనే స్త్రీ సముద్ధరణ సాధ్యం'

నన్నపనేని వెంకటరావు అభిప్రాయం

తెనాలి, మే 20 (పి.టి.ఐ)

పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ఆస్తిహక్కు లభిస్తేనే భారతీయ మహిళ సముద్ధరణ సాధ్యంకాదని మాజీశాసన సభ్యురు శ్రీ నన్నపనేని వెంకటరావువిన్న అభిప్రాయపడారు

తెనాలిలో శాంతి మహిళా మండలి ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ ఇలా హీన వర్గాల మహిళలకు జాగృతి మేలుర్చి సలిసిన అవసరముకు ఎంతేకలదని ఆయన అన్నారు

సమ కార్యక్రమ, శ్రీమతి హేమలతా లవణం తమ మహిళా మండలికి ప్రారంభోత్సవం చేశారు. దేశంలో కుటుంబాభివృద్ధి సమాజాన్ని సృష్టించడానికై కుటుంబ నియంత్రణ పోత్సహించాలని ఆమె మహిళలను కోరారు.

స్థానిక వి ఎస్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎంజెలా స్టోన్‌మేనేజింగ్ అధ్యక్షత వహించారు ముందలి అధ్యక్షురాలు శ్రీమతి పాటిబండ్ల కోటేశ్వరి కార్యదర్శి శ్రీమతి రోడాలక్ష్మీకుమారి తదితరులు ప్రసంగించారు.

నిజామాబాద్ ముదిరాజ్ సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, మే 20

నిజామాబాదు జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు, నాయకత్వములో శ్రీయుతులు ఇటి వర్గీంహాలు యాడ్లి చిన్నలి.గయ్య గంగారెడ్డి, రందోడ్‌లాల్, రవిందర్ కుమార్, బి యాసి వర్మ, మరియు యన్.యస్. వర్మ జిల్లాలోని ముఖ్య కేంద్రాలు పర్యటించి హైద్రాబాదులో ఆఖరి వారంలో జరుగనున్న ముదిరాజ్ మహాసభలు ప్రాధాన్యత వివరించి, అధిక సంఖ్యలో పాల్గొనవలెనని ముదిరాజ్ సత్యులను కోరినారు

కర్నూలు జిల్లా దుర్ఘటనపై మేజిస్ట్రేట్ విచారణకు కలెక్టర్ ఉత్తర్వు

మృతుల సంఖ్య 26 కు పెరుగుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 20

పెదకడబూడి. అక్కడికి సమీప గ్రామాలలో కలి సారా త్రాగి పలువురు మరణించిన సంఘటన గురించి మేజిస్ట్రేట్ విచారణ జరిపించడానికి గుంటూరు జిల్లా కలెక్టరు ఉత్తర్వు జారీ చేశారు.

కల్తీ మద్యాన్ని సేవించి ఇప్పటికే అస్వస్థులుగా ఉన్నవారికి చికిత్స చేయడం కోసం గుంటూరు నుండి ఆయా గ్రామాలకు డాక్టర్లను, పంపించారని, మందులను కూడా సరఫరా చేసారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రభుత్వ డిస్టిలరీల నుండి సారాయిని సేకరించి పరీక్షలు జరిపించాలని ప్రభుత్వం గుంటూరు కలెక్టరును ఆదేశించింది.

కల్తీ మద్యం ఎక్కడి నుండి సరఫరా అయినదో తెలుసుకొన్నారని, ఐతే ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ఆయన చెప్పారు.

సారా విల్వలను సీలుచేసారని, ముందు జాగ్రత్త దృష్ట్యా ప్రభుత్వం సరఫరాచేసిన సారాతుకూడా పరీక్ష చేయిస్తున్నారని అధికారి ప్రతినిధి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆదేశాలపై పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబుస్ సలామ్‌ఖాన్, ఎక్సైజ్ కమిషనర్ శ్రీ అనిల్‌కుమార్ నేడు మంగళగిరి వెళ్ళి, దర్యాప్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

మరి ఇద్దరి మృతి

గుంటూరు:— నిన్న కల్తీసారా తాగిన మరి ఇద్దరు వ్యక్తులు నేడు మరణించడంతో మృతుల సంఖ్య 26కి దాకా పెరిగినది.

21 మంది ఇంకా గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

కలెక్టరు, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆ ప్రాంతంలో మకాంచేసి, కల్తీ సారా త్రాగి అస్వస్థులైన బాధితులనీ గుర్తించడంకోసం చర్యలు తీసుకుంటున్నారు.

ఈ దుర్ఘటనపై దర్యాప్తును కొత్తగా ఏర్పాటు చేసిన ఐ.జి. విభాగంచేపట్టాలనిపోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆదేశించిన తరువాత ఇదివరకే ఆదేశాలు జారీ అయినట్టు తెలుస్తున్నది.

కల్తీసారా 'రెక్టిఫైడ్ స్పిరిట్'గా నిర్ధారణ

ఎక్సైజ్ కమిషనర్ వెల్లడి

గుంటూరు మే 20 (పి.టి.ఐ)

పెదకడబూడి. పరిసర గ్రామాలలో పలువురి మృతికి కారణమైన కల్తీసారా "రెక్టిఫైడ్ స్పిరిట్" అని ఎక్సైజ్ కమిషనర్ శ్రీ అనిల్‌కుమార్ నేడు ప్రకటించారు.

కల్తీసారాలో "మిథైల్‌ఆల్కహాల్" కలిపినట్లు తొలిదశలో అనుమానించారు.

కల్తీసారా తాగి అస్వస్థులై పరిసరాలలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన గ్రామాలను శ్రీ డి సుందర్నిలాల్ గుంటూరు జనరల్ ఆస్పత్రిలో దర్శించారని కూడా ఆయన కలసుకున్నారు.

కల్తీసారాను ఇద్దరు కంట్రాక్టర్లు పెద్దరాజమండ్రి తెప్పించారనీ ప్రభుత్వం సరఫరా చేసిన సారాతోపాటు కల్తీసారాను కూడా తమ యజమాన్యంలోని వివిధదిపోల్ ద్వారా అమ్మించారని శ్రీ డి విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

కల్తీసారా శాంపిల్సును, ప్రభుత్వం సరఫరా చేసిన సారా శాంపిల్సును పరీక్షించగా, కల్తీసారా "రెక్టిఫైడ్ స్పిరిట్" అనీ, అదికూడా కలుషితమైన నీరుకు అని వెల్లడైనదని ఆయన తెలిపారు. ప్రభుత్వం సరఫరాచేసిన సారాలో లోపమేదీ వ్యక్తం కాలేదని అన్నారు.

కల్తీసారా సేవించి వివిధ గ్రామాలలో సుమారు 280 మంది వ్యాధి గస్తు లయ్యారని, అది సేవించిన మీదట వికారం, వాంతులు. ఉదరశోకంలో మంట మొదలైన లక్షణాలు కనిపించాయని శ్రీ డి తెలిపారు.

మరణించిన 26 మంది వ్యక్తుల కుటుంబాలకు గుంటూరు జిల్లా కలెక్టర్ 200 రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు.

లాపోస్‌లో కృత్రిమ వర్షాలకై అమెరికా విఫల యత్నం

216 లక్షల డాలర్ల దుబారా

వాషింగ్టన్, మే 20 (యు.పి.ఐ)

216 లక్షల డాలర్ల వ్యయంతో అగ్నేయ ఆసియాలో అడవి సంవత్సరాలపాటు కృత్రిమంగా వర్షాలు కురిపించడానికి పెంటగాన్ ప్రయత్నించినట్టు శనివారం వెల్లడైనది. అయితే దీనివల్ల కొన్ని అనవసర ఆలోచనలూ తమే పడాయని కూడా వెల్లడైనది.

సెనేట్ విదేశీ సంబంధాల ఉపసంఘం మార్చి 20వ తేదీన జరిపిన విచారణలో యీ రహస్య పథకాలు వెల్లడైనాయి. సెనేటర్ క్లైబోర్న్ పెల్ యీ విషయం చెప్పారు.

పెంటగాన్ విమానాలు సి.130 విమానాలు మొత్తం 26వ ప్రయాణాలు చేసి మేఘాలపై వెండి సీసం అయోడైడ్ పొడి చల్లాయి. "హోచిమిన్ ట్రయిల్ ప్రాంతం"లో కృత్రిమ వర్షాలు కురిపించాలని పెంటగాన్ ప్రయత్నాలు చేసినదని ఆయన చెప్పారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన హోమియో ఫార్మాస్యుటికల్

(ఆంధ్రభూమి పత్రికా)

హైదరాబాద్, మే 20

అమోఘమూర్య స్మారక సంఘ భవనం అనాథలకు నెలకొలిని హోమియో ధర్మాసుపత్రి అంధ్రభూమి మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. సుందరగోపాల్ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ వైద్యశాలను వెలకొలిపిన తూర్పు హైదరాబాద్ లయన్స్ క్లబ్‌ను ఆయన అభినందించారు

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఎన్నికైన శ్రీ ఎ. ఎం. గోవర్ధన్ హోమియో వైద్యులకు యోగ్యతా పత్రాలు ప్రదానం చేసారు అమోఘమూర్య స్మారక హోమియో సంఘం కార్యదర్శి డాక్టర్ ఎన్. కృష్ణారావు చేసున్న సేవను ప్రశంసించారు

